# పెన్ పవర్

## తెలంగాణ రౌండప్

సోమవారం | 23 జూన్ 2025 | పేజీలు 8


# కులమతాలకు అతీతంగా ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు

**హైదరాబాద్ పెన్ పవర్:** భారాస హయాంలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇస్తామని ఇవ్వలేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి విమర్శించారు. మొదటి విడతలో తమ ప్రభుత్వం 4.50లక్షల ఇళ్లు ఇవ్వాలని నిర్ణయించిందన్నారు. నల్గొండ జిల్లా నకిరేకల్‌లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.

"ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇళ్లు ఇస్తున్నాం. కులమతాలకు అతీతంగా కేటాయిస్తున్నాం. ఎన్నికల నాటికి పేదలకు 20లక్షల ఇళ్లు కట్టిస్తాం. లబ్ధిదారులకు 4 విడతల్లో రూ.5లక్షలు ఇస్తున్నాం. మధ్యవర్తులకు కాకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోనే వేస్తాం. న్యాయమైన భూ సమస్యలను ప్రభుత్వం పరిష్కరిస్తుంది" అని పొంగులేటి చెప్పారు.



# ప్రభుత్వం ప్రధాన లక్ష్యం.. విద్య, వైద్యం, వ్యవసాయం: మంత్రి శ్రీధర్‌బాబు



**కరీంనగర్ పెన్ పవర్:** అందరి సహకారంతో అన్ని రంగాల్లో తెలంగాణ అగ్రగామి రాష్ట్రంగా నిలుస్తోందని మంత్రులు వ్యాఖ్యానించారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో విద్య, వైద్యం, వ్యవసాయంపై మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు మంత్రులు పలు సూచనలు చేశారు. ప్రభుత్వం ప్రధాన లక్ష్యం.. విద్య, వైద్యం, వ్యవసాయమని, ఈ విషయంలో పూర్తి బాధ్యత కలెక్టర్లదేనని మంత్రి శ్రీధర్‌బాబు తేల్చి చెప్పారు. వ్యవసాయానికి పెద్దపీట వేసే దిశగా ప్రభుత్వం అడుగులు

-2 లో

# తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని సీఎం రేవంత్‌రెడ్డి దెబ్బతీస్తున్నారు



**హైదరాబాద్ పెన్ పవర్:** ఎందరో పౌరుల బలిదానాలతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని, తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని సీఎం రేవంత్‌రెడ్డి దెబ్బతీస్తున్నారని ఎంపీ ఈటల రాజేందర్ విమర్శించారు. సికింద్రాబాద్‌లో నిర్వహించిన వికసిత భారత్ సంకల్ప సభలో ఈటల మాట్లాడుతూ.. ప్రధాని మోదీ పాలనను కొనియాడారు. "నేను ఆరోగ్యమంత్రిగా ఉన్నప్పుడు దేశంలో దీనపరిస్థితి నెలకొని ఉంది. కరోనా వల్ల ప్రపంచమంతా విలవిల్లాడిపోయింది. అమెరికా, చైనాల్లో వచ్చిన పరిస్థితులు భారత్‌లోనూ వస్తాయని భయపెట్టారు. ఎంత మంది భయపెట్టినా ప్రధాని మోదీ భయపడలేదు. దేశంలోనే కొవిడ్ వ్యాక్సిన్ల తయారీని ప్రధాని ప్రోత్సహించారు. దేశ ప్రజలకే కాదు.. విదేశాలకు కూడా వ్యాక్సిన్లు ఇచ్చి భారత్ ఆదుకుంది. మన దేశంలో మేధోశక్తి విదేశాలకు వలస పోవద్దని భావించి ప్రధాని మోదీ మేకిన్ ఇండియా అమలు చేశారు. ఎన్నో కోట్ల నిధులు ఇచ్చి స్టార్టప్ కంపెనీలను కేంద్రం ప్రోత్సహించింది" అని ఈటల చెప్పారు.

# ఇరాన్ పై అమెరికా దాడులు... తీవ్రంగా స్పందించిన ఒవైసీ

- ఇరాన్‌పై అమెరికా దాడులను తీవ్రంగా ఖండించిన ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ
- ఇవి అంతర్జాతీయ చట్టాలు, ఐరాస చార్టర్‌కు విరుద్ధమని వ్యాఖ్య
- గాజాలో జరుగుతున్న మారణహోమాన్ని దాచిపెట్టేందుకే ఈ దాడులని ఆరోపణ
- ఇరాన్ తన అణు కార్యక్రమాన్ని ఆపదని, ఎన్‌పీటీ నుంచి వైదొలుగుతుందని జోస్యం
- ఇజ్రాయెల్ అణ్వాయుధాల విషయంలో అమెరికా ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తోందని విమర్శ
- ఈ దాడులతో అరబ్, ముస్లిం దేశాలు అణ్వాయుధాల వైపు మొగ్గుతాయని అభిప్రాయం



**హైదరాబాద్ పెన్ పవర్:** ఇరాన్‌లోని మూడు అణు కేంద్రాలపై అమెరికా జరిపిన దాడుల పట్ల ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ తీవ్రంగా స్పందించారు. ఇది అంతర్జాతీయ చట్టాలను, ఐక్యరాజ్యసమితి (ఐరాస) చార్టర్‌ను పూర్తిగా ఉల్లంఘించడమేనని ధ్వజమెత్తారు. గాజాలో పాలస్తీనియన్లపై జరుగుతున్న మారణహోమాన్ని కప్పిపుచ్చేందుకే అమెరికా ఈ దాడులకు పాల్పడుతోందని ఆయన ఆరోపించారు. ఈ దాడులతో ఇరాన్ తన అణు కార్యక్రమాన్ని ఆపుతుందని భావించడంలేదని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో విలేకరులతో మాట్లాడిన ఒవైసీ, అమెరికా చర్యలు కేవలం అంతర్జాతీయ చట్టాలు, ఐరాస చార్టర్‌ను మాత్రమే కాకుండా, అణ్వస్త్ర వ్యాప్తి నిరోధక ఒప్పందం (ఎన్‌పీటీ) మరియు అమెరికా రాజ్యాంగాన్ని కూడా ఉల్లంఘిస్తున్నాయని అన్నారు. అమెరికా రాజ్యాంగం ప్రకారం, అమెరికా కాంగ్రెస్ అనుమతి లేకుండా ఏ దేశంపైనా యుద్ధం చేయరాదని ఆయన గుర్తుచేశారు. ఇజ్రాయెల్ అణ్వాయుధాల విషయంలో అమెరికా ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తోందని ఒవైసీ ప్రశ్నించారు. "700 నుంచి 800 అణు వార్‌హెడ్‌లు కలిగి, ఎన్‌పీటీపై సంతకం చేయని, ఐఏఈఏ (అంతర్జాతీయ అణు ఇంధన సంస్థ) ఇన్‌స్పెక్టర్లను అనుమతించని ఇజ్రాయెల్ గురించి ఎవరూ మాట్లాడటం లేదు" అని ఆయన అన్నారు. ఇరాన్ రాబోయే 5 నుంచి 10 సంవత్సరాలలో 90 శాతం యురేనియం శుద్ధి చేస్తుందని, ఇరాన్‌ను ఎవరూ ఆపలేరని, ఆ దేశం ఎన్‌పీటీ నుంచి వైదొలుగుతుందని కూడా ఆయన జోస్యం చెప్పారు. అమెరికా దాడుల నేపథ్యంలో, ఈ ప్రాంతంలోని అరబ్ మరియు ముస్లిం దేశాలు ఇజ్రాయెల్ ఆధిపత్యాన్ని, బ్లాక్‌మెయిల్‌ను ఎదుర్కోవడానికి అణ్వాయుధాలను

-2 లో

# యూపీఏ హయాంలో రిమోట్ కంట్రోల్ ప్రభుత్వం

**సికింద్రాబాద్ పెన్ పవర్:** యూపీఏ హయాంలో రిమోట్ కంట్రోల్ ప్రభుత్వం ఉండేదని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. సికింద్రాబాద్‌లో ఎంపీ ఈటల రాజేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన వికసిత భారత్ సంకల్ప సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. మోదీ నేతృత్వంలో అద్భుత, సమర్థవంతమైన పరిపాలన అందిస్తున్నామన్నారు. ప్రజల ఆకాంక్షలు, ఆశలకు అనుగుణంగా భాజపా పాలిస్తోందని చెప్పారు. "కాంగ్రెస్ హయాంలో ఎక్కడ చూసిన అవినీతి వార్తలే. దేశంలో అవినీతి ప్రభుత్వం ఉండవద్దని 2014లో భాజపాని అద్భుత మెజార్టీతో గెలిపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో పాకిస్థాన్ ఆడిందే ఆట.. పాడిందే పాటగా ఉండేది. దేశంలోని పలు ప్రాంతాలను ఉగ్రవాదులు

-2 లో



# ఇరాన్ పై అమెరికా దాడులు... తీవ్రంగా స్పందించిన ఒవైసీ

- మొదటి పేజీ తరువాయి

సమకూర్చుకోవాలని నిర్ణయించుకుంటాయని ఒవైసీ అభిప్రాయపడ్డారు. “మీరు వారిని ఆపలేరు” అని ఆయన అన్నారు. ఇరాన్ వద్ద అణ్వాయుధాలు లేవని అమెరికా ఇంటెలిజెన్స్ స్వయంగా స్పష్టం చేసిందని, ఈ విషయాన్ని అమెరికా ఇంటెలిజెన్స్ డైరెక్టర్ తులసి గబార్డ్ కూడా చెప్పారని ఒవైసీ ఉటంకించారు.

మధ్యప్రాచ్యంలో యుద్ధం వస్తే అక్కడ నివసిస్తున్న 60 లక్షల మంది భారతీయుల భద్రతపై ఒవైసీ ఆందోళన వ్యక్తం చేశారు. ఆ ప్రాంతంలో భారతీయ కంపెనీలకు పెట్టుబడులు ఉన్నాయని, అక్కడ పనిచేస్తున్న భారతీయ పౌరులు దేశానికి గణనీయమైన విదేశీ మారక ద్రవ్యాన్ని పంపిస్తున్నారని ఆయన గుర్తుచేశారు.

ఇదే సమయంలో పాకిస్థాన్‌పై కూడా ఒవైసీ విరుచుకుపడ్డారు. మధ్యప్రాచ్యాన్ని యుద్ధంలోకి నెట్టినందుకు ట్రంప్‌కు నోబెల్ శాంతి బహుమతి ఇవ్వాలని ఇస్లామాబాద్ డిమాండ్ చేస్తోందా అని ఆయన ప్రశ్నించారు. “దీనికోసమేనా పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ (జనరల్ అసిమ్ మునీర్) అమెరికా అధ్యక్షుడితో కలిసి భోజనం చేసింది?” అని ఆయన వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు.

## యూపీఏ హయాంలో రిమోట్ కంట్రోల్ ప్రభుత్వం

- మొదటి పేజీ తరువాయి

నాశనం చేశారు. హైదరాబాద్‌లోనూ పాక్ ఉగ్రవాదులు రక్తపాతం సృష్టించారు. ఉగ్రవాద కార్యకలాపాలు జరిగినా.. ఏం చేయలేని నిస్సహాయ పరిస్థితుల్లో కాంగ్రెస్ ఉండేది. ప్రస్తుతం ప్రధాని మోదీ నేతృత్వంలో పాక్ దాడులకు గట్టిగా బదులిచ్చాం. ప్రపంచ దేశాలు నివ్వెరపోయేలా గట్టి జవాబు ఇచ్చాం”అని కిషన్‌రెడ్డి అన్నారు.

### మోదీ 11 ఏళ్ల పాలన దేశానికి స్వర్ణయుగం: ఏలేటి మహేశ్వర్‌రెడ్డి

తెలంగాణకు మోదీ 11 ఏళ్లలో రూ.11లక్షల కోట్లు ఖర్చు చేశారని భాజపా శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి తెలిపారు. మోదీ 11 ఏళ్ల పాలన దేశానికి స్వర్ణయుగమన్నారు. ఈటల రాజేందర్ ప్రజల కోసం అలుపెరగని పోరాటం చేస్తున్నారని చెప్పారు. ఈటల ఎంపీ అయ్యి ఏడాది అయిన సందర్భంగా అభినందనలు తెలిపారు. ఈటల నాయకత్వం రాష్ట్రానికి అవసరమన్నారు. జరగబోయే ఎన్నికల్లో నేతలందరం కలిసి పనిచేసి విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

## ప్రభుత్వం ప్రధాన లక్ష్యం..

## విద్య, వైద్యం, వ్యవసాయం: మంత్రి శ్రీధర్‌బాబు

- మొదటి పేజీ తరువాయి

వేస్తోందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. కర్షకులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సకాలంలో విత్తనాలు, ఎరువులు అందిస్తున్నామన్నారు. కరీంనగర్ జిల్లాలో ఒక్క గుంట కూడా బీడు భూమి లేకుండా సాగుచేయాలని సూచించారు. ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు అధికారులు వివరించాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు.

## పర్సనల్ లోన్?ను గడువు కంటే ముందే కట్టే అలవాటుందా..? అయితే ఇది మీకోసమే..




**హైదరాబాద్ పెన్ పవర్:**పర్సనల్ లోన్?ను గడువు కంటే ముందే చెల్లించడం క్రెడిట్ స్కోర్‌ను దెబ్బతీస్తుందని అనుకుంటారు. నిజానికి, రుణాన్ని సకాలంలో తిరిగి చెల్లించడం మీ క్రెడిట్‌కు పాజిటివ్? అవుతుంది. లోన్?ను తిరిగి చెల్లించడం వలన మీ యాక్టివ్? అకౌంట్ల సగటు వయస్సు కొద్దిగా తగ్గుతుంది. – ఉదాహరణకు, మీకు ఒక పాత క్రెడిట్ కార్డు, ఒక కొత్త క్రెడిట్ కార్డు, ఒక లోన్ ఉన్నాయనుకుందాం. లోన్ అకౌంట్ క్లోజ్ అయినప్పుడు, మీ మిగిలిన అకౌంట్ల సగటు వయస్సు కాస్త ప్రభావితం కావచ్చు. ఇది చాలా స్వల్పమైన ప్రభావం. కానీ ఇది మీరు లోన్?ను తిరిగి చెల్లించగలరని కూడా చూపిస్తుంది. అంతిమంగా మీ క్రెడిట్ స్కోర్‌పై చాలా సానుకూల ప్రభావం ఉంటుంది. క్రెడిట్? స్కోర్?కు సంబంధించిన చాలా విషయాల్లో జనంలో అపోహలు ఉన్నాయి. క్రెడిట్? రిపోర్ట్?ను చెక్? చేయడం??, ఎక్కువ బ్యాంకు ఖాతాలు ఉండటం, లోన్ల వాయిదాల చెల్లింపు, అప్పులు తీసుకోవడం గురించి చాలా మంది అనవసరంగా ఆందోళన పడుతుంటారు. ఇలాంటి అపోహలపై అవగాహన కలిగించే కథనం ఇది. క్రెడిట్ కార్డుపై ఎప్పుడూ కొంత అప్పు ఉంటేనే క్రెడిట్? స్కోర్? పెరుగుతుందని కొందరు పొరబడుతుంటారు. ఇది నిజం కాదు. నెలల తరబడి కార్డులో లోన్ ?ఉండటం వల్ల ఎటువంటి ప్రయోజనమూ ఉండదు. స్కోర్ పెరగాలంటే ప్రతి నెలా బ్యాలెన్స్‌ను పూర్తిగా చెల్లించాలి. ఇది మీరు క్రెడిట్‌ను బాధ్యతాయుతంగా వాడుకుంటున్నారని సూచిస్తుంది. మీ క్రెడిట్ వాడకం నిష్పత్తిని తగ్గిస్తుంది. ఈ రెండూ మీ స్కోర్‌కు సహాయపడతాయి.

## ఆపరేషన్ మిడ్నైడ్ హామర్: అమెరికాలో హై అలెర్ట్.. ట్రంప్ పర్యటనలన్నీ రద్దు

**హైదరాబాద్ పెన్ పవర్:**పశ్చిమాసియాలో ఉద్రిక్తపరిస్థితుల నేపథ్యంలో అమెరికాలో హై అలెర్ట్? ప్రకటించారు. ఇరాన్? అణు స్థావరాలపై విరుచుకుపడిన అమెరికా... ప్రతి దాడులు జరుపుతుందనే అనుమానంతో ముందస్తు చర్యగా ట్రంప్? తన అధికారిక పర్యటనలు రద్దు చేసుకున్నారు. ఇజ్రాయెల్‌కు మద్దతుగా అమెరికా కూడా యుద్ధంలోకి దిగడంతో ఉద్రిక్తతలు ఒక్కసారిగా పెరిగాయి. ‘అమెరికా దాడులు మొదలు పెట్టింది.. ఇక మేం ముగింపు ఇస్తాం’ అని ఇరాన్ తాజాగా హెచ్చరిక చేసింది. ఈ క్రమంలో ఇరాన్ ప్రతీకార చర్యలకు ధీటుగా సమాధానం ఇస్తుందనే అనుమానంతో అమెరికాపాలకులు హైఅలర్ట్ ప్రకటించారుఅమెరికాలోని ప్రధానగరాల్లో ప్రార్థనా స్థలాలు, సున్నితమైన ప్రాంతాల్లో నిఘాను పటిష్ఠం చేసింది. వాషింగ్టన్ సహా పలు నగరాల్లో హైఅలర్ట్ ప్రకటించింది. ఇరాన్‌లో దాడుల నేపథ్యంలో పరిస్థితిని పర్యవేక్షిస్తున్నట్లు న్యూయార్క్ పోలీస్ అధికారులు తెలిపారు. పలు ముఖ్య ప్రాంతాల్లో భద్రతాపరమైన చర్యలను కట్టుదిట్టం చేసినట్లు తెలిపారు.

ప్రస్తుత పరిస్థితుల వల్ల ప్రభావితమయ్యే అవకాశం ఉన్న కమ్యూనిటీలతో ముడిపడి ఉన్న ప్రదేశాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టామని NYPD మాజీ ఇన్‌స్పెక్టర్ పాల్ మౌరోవెల్లడించారు. ఇజ్రాయెల్‌తో ముడిపడి ఉన్న ప్రదేశాలు, షియా మసీదుల్లో గస్తీని పెంచామన్నారు.

న్యూయార్క్?లో భద్రతా బలగాల గస్తీని పెంచారు. ఇరాన్‌లో జరుగుతున్న పరిస్థితిని ట్రాక్ చేస్తున్నారు. నగరం అంతటా అదనపు బలగాలను మోహరించాం’. అని పేర్కొన్నారు. పలు శాఖల సమన్వయంతో పనిచేస్తున్నామని, న్యూయార్క్ నగరానికి ఏదైనా ప్రమాదం పొంచి ఉందో లేదో పర్యవేక్షిస్తూనే ఉన్నామని పోలీస్? విభాగం తెలిపింది. ఇరాన్‌లోని మూడు అణుకేంద్రాలే లక్ష్యంగా అమెరికా తీవ్ర దాడులకు పాల్పడింది. అత్యంత శక్తివంతమైన B-2 స్పిరిట్? బాంబర్లతో ఫోర్డో అణుకేంద్రాన్ని ధ్వంసం చేశామని స్వయంగా అధ్యక్షుడు ట్రంప్? వెల్లడించారు. అయితే ప్రతీకారంగా ఇరాన్? దాడులకు




తెగబడే అవకాశం ఉండడంతో స్థానిక ప్రభుత్వాలు అప్రమత్తమయ్యాయి. పౌరులకు ఎలాంటి హాని జరగకుండా ఉండేందుకు ముందుగానే జాగ్రత్తపడుతున్నాయి. అందులో భాగంగా ప్రార్థనా స్థలాలు, సున్నితమైన ప్రాంతాల్లో నిఘాను పటిష్ఠం చేశాయి.

# నేను పొలిటీషియన్ ని కాను....పవన్ బోల్డ్ స్టేట్మెంట్

**హైదరాబాద్ పెన్ పవర్:**పవర్ స్టార్ పవన్ కళ్యాణ్. ఇది వెండి తెర మీద ఆయనకు ఉన్న పవర్ ఫుల్ పేరు. ఆయన పేరులోనే పవర్ ఉంది. ఒక వైబ్రేషన్ ఉంది. ఒక బిగ్ సౌండ్ ఉంది. ఒక సునామీ లాంటి భావోద్వేగం ఉంది. అందుకే పవన్ కి అంతా కనెక్ట్ అయిపోతారు.

ఇక సినిమా యాక్టర్ గా ఉంటూ పొలిటికల్ గా టర్న్ అయిన వారు పవన్ కళ్యాణ్. రాజకీయంగా పవన్ సక్సెస్ అయ్యారా అయితే ఎంతవరకూ అన్న ప్రశ్నలు వస్తూంటాయి. అయితే రాజకీయాల మీద పవన్ కి ఉన్న తపన ఆసక్తి పట్టుదల వీటిని కొలమానంగా తీసుకుంటే మాత్రం ఆయన సక్సెస్ అయినట్లుగానే చెప్పాలి.ఎందుకంటే విజయం అపజయం అన్నవి జస్ట్ మార్కుల లాంటివి. కానీ వీటిని నడిపించే అసలైన కంటెంట్ ఏంటి అంటే తాము ఎంచుకున్న రంగం మీద అమితమైన గౌరవం అభిమానం ఉండడం. అవి ఉన్న నాడు జయాపజయాలతో నిమిత్తం లేదు. పవన్ ఈ రోజున ఉప ముఖ్యమంత్రి. రేపటి రోజున ముఖ్యమంత్రి కూడా కావచ్చు. అయితే ఇదే సక్సెస్ రేటు, ఇలాగేనా కొలమానం వేసి చూడాలి అంటే కాదనే అంటారు చాలా మంది.ఇక పవన్ విషయం తీసుకుంటే పదవులకు ఆయన దూరంగానే ఉంటారు. అందుకే తనకు సీఎం పదవి కోరుకోలేదు. ఏ రకమైన ఒత్తిడి పెట్టలేదు. రాష్ట్రం బాగుండాలి అంటే చంద్రబాబు లాంటి విజనరీ సీఎం గా మరో పదిహేనేళ్ళు ఉండాలని



మనస్ఫూర్తిగా కోరుకోవడమే కాదు అనేక సభలలో కూడా ఓపెన్ గానే చెప్పి ఉన్నారు.

మరి ఇది ఫక్తు రాజకీయ నాయకుడి లక్షణం కానే కాదు కదా. రాజకీయ నేత అంటే పదవులు అధికారం ఇదే కదా వర్తమానంలో నిర్వచనం. అందుకే పవన్ తాను పొలిటీషియన్ కాదు అని అంటున్నారు. తనను అలా పిలవవద్దు అని కూడా అంటున్నారు. మరి పవన్ ని ఎలా పిలవాలి అంటే ఆయనను సోషల్ యాక్టివిస్టుగా పిలవాలని కోరుతున్నారు. అలాగే చూడాలని ఆయన ఆశిస్తున్నారు.సోషల్ యాక్టివిస్టు ఎపుడూ ముందు సమాజం గురించి చూస్తారు, ఆలోచిస్తారు. తాను ఉన్న సొసైటీ బాగుందా లేదా అని ఆలోచిస్తారు. సొసైటీ బాగు కోసం తనదైన శైలిలో పనిచేస్తారు. తాను ఎంచుకున్న మార్గంలో తాను చూసుకున్న రంగంలోనే ఉంటూ మంచి సమాజం కోసం పాటు పడతారు. ఇక్కడ పదవులతో పని లేదు, అధికారాల పేచీ పూచీ అంతకంటే లేదు.అందుకే పవన్ తనను సోషల్ యాక్టివిస్టుగా చూడమనే కోరుతున్నారు. తాజాగా ఆయన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఈ రకమైన కామెంట్స్ చేశారు. ఇక నటుడిగా కంటే తాను రాజకీయ రంగం మీదనే ఎక్కువ ఫోకస్ పెడతాను అని ఆయన చెప్పడమూ జరిగింది. ఇవన్నీ చూస్తే కనుక పవన్ కళ్యాణ్ మాటలు ప్రకటనల మధ్య వైవిధ్యం గురించి అంతా మాట్లాడుతూ ట్రోల్స్ చేస్తారు.

అయితే ఆయన రొటీన్ పొలిటీషియన్ కాదని ఆయనను బాగా విశ్లేషించేవారు చెప్పేమాట. ఎక్కడ మంచి ఉంటే అక్కడ దానిని ఆయన తీసుకుంటారు. ఫిలసఫీలు సిద్ధాంతాల రాద్ధాంతాల కంటే మంచి సమాజం కోసం మనం అన్న సూత్రాన్ని ఆయన నమ్ముతారు. అందుకే ఆయన పొలిటీషియన్ కాదు అని అంటారు. అదే మాట ఆయన అంటూ తాను సోషల్ యాక్టివిస్టుని అంటున్నారు. మరి ఈ సోషల్ యాక్టివిస్టు భవిష్యత్తు రాజకీయాల్లో ఎలా ఉంటుందో ఏ మలుపు తిరుగుతుందో చూడాలి.సాధారణంగా సోషల్ యాక్టివిస్టులు రాజకీయాల్లోకి రారు. వచ్చినా ఇమడలేరు. వారు తాము ఎంచుకున్న ఉద్యమ పంథాలోనే ముందుకు సాగుతారు. కానీ పవన్ కళ్యాణ్ రాజకీయాల్లో సోషల్ యాక్టివిస్టుగా ఉంటున్నారు. ఒక విధంగా ఆయన తన రాజకీయ ప్రస్థానాన్ని ఒక ప్రయోగంగా చేసుకుని ముందుకు సాగుతున్నారు. వాటి ఫలితాలు ఎలా ఉంటాయన్నది వేచి చూడాల్సిందే.

## ఏపీలో నెలాఖరుకు 'సూపర్ 6' పండుగే.. బాబు కీలక నిర్ణయం!



**హైదరాబాద్ పెన్ పవర్:**ఏపీలో మరో సూపర్ సిక్స్ పథకాన్ని అమలు చేసేందుకు సీఎం చంద్రబాబు కార్యాచరణ సిద్ధం చేశారు. శనివారం ఆయన దీనికి సంబంధించి కీలక ఆదేశాలు ఇచ్చారు. దీంతో ఈ నెలాఖరు నాటికి రైతులకు మేలు చేసేలా నిర్ణయం ఉండనుంది. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో %-%అన్నదాత సుఖీభవ%-% ఒకటి. రైతులకు ఏటా 20 వేల రూపాయల మేరకు పెట్టుబడి సాయంఅందిస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. దీనిపై అన్నాదాతలు ఆశలు పెట్టుకున్నారు. ఎప్పుడెప్పుడు అమలు చేస్తారా? అని ఎదురు చూస్తున్నారు. వాస్తవానికి గత ఏడాదే ఈ పథకం అమలు చేయాలని నిర్ణయించారు. అయితే.. కొన్నికారణాలతో వాయిదా పడింది.ఇక, జూన్ 20నే అన్నదాత సుఖీభవ పథకాన్ని అందిస్తామని కొన్నాళ్ల కిందట సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ చెప్పారు. మహానాడులోనూ దీనిపై ప్రకటన చేశారు. కానీ.. జూన్ 20న కూడా ఇది అమలు కాలేదు. దీంతో రైతుల్లో నిరాశ వ్యక్తమైంది. మరోవైపు.. లబ్ధి దారుల జాబితాల్లో 8 లక్షల మంది రైతులకు కోత పెట్టారన్న వాదన తెరమీదికి వచ్చింది. వీటన్నింటినీ పరిశీలించిన సీఎం చంద్రబాబు అర్హులైన ప్రతి రైతుకు ఈ పథకాన్ని అమలు చేయాలని తాజాగా ఆదేశాలు జారీ చేశారు. అవసరమైతే.. మరోసారి వెరిఫై చేయాలని సూచించారు.ఇక, ఈ పథకాన్ని జూన్ నెలాఖరులో అమలు చేయనున్నట్టు సీఎం చంద్రబాబు అంతర్గత సమావేశంలో అధికారులకు తెలిపా రు. ఈ పథకం కింద రైతులకు మూడు విడతల్లో నిధులు మంజూరు చేస్తారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం కిసాన్ యోజనను దీనికి అనుసంధానిస్తూ.. రాష్ట్రంలో అమలు చేస్తారు. దీనికింద కేంద్రం రూ.2000 చొప్పున మూడు విడతల్లో రైతుల ఖాతాల్లో వేయనుంది. అదేసమయంలో రాష్ట్ర ప్రభుత్వం మూడు విడతలుగా నిధులను వారి ఖాతాల్లో జమ చేయనుంది. ఇక, కేంద్రం ఈ నెల ఆఖరు నాటికి పీఎం కిసాన్‌ను అమలు చేయనున్నట్టు రాష్ట్రానికి సమాచారం అందింది.దీంతో అదేరోజు రాష్ట్రంలోనూ రైతులకు నిధులు విడుదల చేయనున్నారు. కాగా.. వైసీపీ గతంలో ఏటా 13 వేల చొప్పున రైతులకు ఇస్తామని చెప్పి.. కేంద్రం ఇచ్చిన రూ.6000(మూడు విడతల్లో)లను మినహాయించి.. మిగిలిన ఏడు వేలు కలిపి వేసింది. ఇప్పుడు కూడా అదే పంథాలో కూటమి సర్కారు రైతులకు నిధులు మంజూరు చేయాలని నిర్ణయించింది. అంటే.. కేంద్రం ఇచ్చే ఆరు వేలను మినహాయించి.. ఒక్కొక్క రైతుకు వారి వారి ఖాతాల్లో రూ.14 వేల చొప్పున ఖాతాల్లో వేయనుంది. తొలి విడతలో ఏడు వేలు, రెండో విడతలో ఏడు వేలు.. చివరి విడతలో ఆరు వేల చొప్పున ఖాతాల్లో నిధులు జమచేయనున్నారు.

## లైవ్ గా రూ. 7 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డ తహసీల్దార్..




**హైదరాబాద్ పెన్ పవర్:**భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఓ తహసీల్దార్ లైవ్ లో లంచం తీసుకుంటూ అడ్డంగా బుక్కయ్యాడు. జిల్లాలోని అశ్వాపురం మండలంలో చోటు చేసుకుంది ఈ ఘటన. ఆదివారం ( జూన్ 22 ) జరిగిన ఈ ఘటనకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి. నెల్లిపాక రెవెన్యూ పరిధిలో మల్లెమడుగు గ్రామానికి చెందిన అరుణ 20 కుంటల భూమిని అదే గ్రామానికి చెందిన తూము శేఖర్, బద్ది సందీప్ అనే ఇద్దరికీ అమ్మింది. పట్టా 5తమ పేరు మీదకు మార్చుకోవడం కోసం తహసీల్దార్ రాజారావును సంప్రదించారు బాధితులు. స్థానిక మీసేవలో స్లాట్ బుక్ చేసుకోని తహసీల్దార్ ను సంప్రదించగా.. రాజారావు రూ. 7 వేలు లంచం డిమాండ్ చేశాడు. దీంతో రాజారావుకు లంచం ఇస్తూ తెలివిగా సెల్ ఫోన్లో రికార్డ్ చేశాడు బాధితుడు. ఈ విషయాన్ని పసిగట్టలేకపోయాడు తహసీల్దార్. తానే డబ్బులు తీసుకుని లెక్క పెడుతూ మరీ రూ.ఏడు వేలే ఇస్తారా నాకు మరింత ఎక్కువ ఇవ్వండి అంటూ డిమాండ్ చేశాడు. ఈ మాటలు కూడా వీడియోలో రికార్డు అయ్యాయి.తహసిల్దార్ బహిరంగంగా లంచం తీసుకుంటున్న వీడియో బయటికి రావడంతో.. తహసిల్దార్ తో పాటుగా లంచం ఇచ్చిన వాళ్లు అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. తహసిల్దార్ చేసిన నిర్వాకానికి జిల్లా ఉన్నతాధికారులు

తలలు పట్టుకుంటున్నారు. ఏసీబీ అధికారులు తరచూ దాడులు చేస్తూ అవినీతి అధికారులను అరెస్ట్ చేస్తున్నప్పటికీ అధికారుల తీరులో మార్పు రావడం లేదు. ఎవరైనా లంచం డిమాండ్ చేస్తే భయపడకుండా.. తమ దృష్టికి తీసుకురావాలని సూచిస్తున్నారు అధికారులు.

# వాతావరణ శాఖ సూచనలు విన్నారా? అయితే అలెర్ట్ గా ఉండాల్సిందే

**హైదరాబాద్ పెన్ పవర్:**ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో భారీ వర్షాలు పడే అవకాశముందని వాతావరణ కేంద్రం హెచ్చరికలు జారీ చేసింది. నైరుతి రుతుపవనాలు ప్రవేశించడంతో పాటు ఉపరితల ఆవర్తన ప్రభావంతో వర్షాలు దంచికొడతాయని చెప్పింది. ఖరీఫ్ సీజన్ మొదలు కావడంతో రైతులు కూడా వర్షం కోసం ఎదురు చూస్తున్నారు. అయితే రానున్న రెండు రోజుల పాటు రెండు తెలుగు రాష్ట్రాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశముందని తెలిసింది. ఈ మేరకు రైతులకు వాతావరణ శాఖ తీపికబురు అందించింది. ఇప్పుడు పడే వర్షాలతో ఖరీఫ్ సాగుకు సులువుగా మారుతుందని, వరుణుడు కరుణించాలని అన్నదాతలు కోరుకుంటున్న సమయంలో వాతావరణ శాఖ గుడ్ న్యూస్ చెప్పింది.




**బలమైన ఈదురుగాలులు...**

ఆంధ్రప్రదేశ్ లో మోస్తరు నుంచి భారీ వర్షాలు పడతాయని తెలిపింది. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడతాయనిచెప్పింది. గంటకు నలభై కిలోమీటర్ల నుంచి యాభై కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశముందని కూడా తెలిపింది. భారీ వర్షాలు పడతాయని ప్రజలు కొన్ని ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ఈ మేరకు విశాఖ వాతావరణ కేంద్రం హెచ్చరికలు జారీ చసింది. కొన్ని ప్రాంతాల్లో కుండపోత వర్షం కురిసే అవకాశముందని అవసరమైతే తప్ప ప్రజలు బయటకు రావద్దని కూడా వార్నింగ్ ఇచ్చింది. ఈదురుగాలుల ప్రభావం ఎక్కువగా ఉంటుందని, చెట్లకింద హోర్డింగ్ ల కింద నిల్చోవద్దని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ కోరింది.

**ఈరోజు తెలంగాణలో ఈ జిల్లాల్లో...**

తెలంగాణలోనూ రానున్న రెండు రోజులు పాటు మోస్తరు నుంచి తేలికపాటి వర్షాలు పడతాయని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది. ముప్ఫయి నుంచి నలభై కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని కూడా చెప్పింది. కొన్ని ప్రాంతాల్లో ఉరుములు మెరుపులతో కూడి బలమైన గాలులతో కూడిన వర్షం పడనుండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చెప్పింది. ఈరోజు నాగర్ కర్నూల్, కామారెడ్డి, మెదక్, సంగారెడ్డి, వికారాబాద్, మేడ్చల్ మల్కాజ్ గిరి, హైదరాబాద్, రంగారెడ్డి, హన్మకొండ, వరంగల్, మహబూబాబాద్, సూర్యాపేట, ఖమ్మం, కొత్తగూడెం, ములుగు, జయశంకర్ భూపాలపల్లి, పెద్దపల్లి, కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, నిజామాబాద్, నిర్మల్, మంచిర్యాల, కుమురం భీం ఆసిఫాబాద్, ఆదిలాబాద్ జిల్లాల్లో వర్షాలు పడతాయని చెప్పింది.

# రైతులకు గుడ్ న్యూస్ చెప్పిన సర్కార్.. అర్హత ఉన్నోళ్లు టెన్షన్ పడక్కర్లేదు

**హైదరాబాద్ పెన్ పవర్:**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటయి ఏడాది పూర్తయిన సందర్భంగా ఇస్తున్న హామీలను వరసగా అమలు చేస్తుంది. ఇప్పటికే అనేక హామీలను అమలు చేసిన ప్రభుత్వం ఇటీవల అన్నదాత సుఖీభవ పథకం కింద నిధులను విడుదల చేసింది. తల్లుల ఖాతాల్లో పదమూడు వేల రూపాయలు ఒక్కొక్క విద్యార్థికి జమ చేసింది. ఇక ఇప్పుడు రైతుల వంతు వచ్చింది. రైతులు ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడంతో అన్నదాత సుఖీభవ పథకాన్ని విడుదల చేయాలని నిర్ణయించింది. పీఎం కిసాన్ పథకం నిధులతో కలిపి విడుదల చేసేలా చర్యలు ప్రారంభించింది. ఇరవై వేల రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చినా కేంద్ర ప్రభుత్వం ఇచ్చే ఆరు వేల రూపాయలు తీసేస్తే పథ్నాలుగు వేల రూపాయలు విడతల వారీగా అంటే మూడు దఫాల్లో జమ చేయనుంది.




**గత ఏడాది జమ కాకపోవడంతో...**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటి వరకూ అన్నదాత సుఖీభవ పథకం నిధులు విడుదల చేయలేదు. ఖరీఫ్, రబీ సీజన్ లు గత ఏడాది గడిచిపోయినా నిధులు విడుదల కాలేదన్న అసంతృప్తిలో అన్నదాతలకు ఊరట కల్గించేలా నిర్ణయం తీసుకుంది. అయితే దీనికి సంబంధించి అర్హులైన లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ కూడా పూర్తయింది. పీఎం కిసాన్ నిధులు ఈ వారంలోనే కేంద్ర ప్రభుత్వం విడుదల చేయనుంది. దీంతో పాటు నాలుగు వేల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఇవ్వాలని నిర్ణయించింది. అంటే రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే నాలుగు వేల రూపాయలు, కేంద్ర ప్రభుత్వం ఇచ్చే రెండు వేల రూపాయలు కలిపి మొత్తం ఆరు వేల రూపాయలు అన్నదాతల ఖాతాలో జమ కానున్నాయి.

**అర్హులైన వారిని గుర్తించి...**

వ్యవసాయ శాఖ ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ లో అన్నదాత సుఖీభవ పథకం కింద అర్హులైన లబ్దిదారుల జాబితా సిద్ధమయినట్లు తెలిసింది. మొత్తం 46 లక్షల మందికి అన్నదాత సుఖీభవ పథకం వర్తించనుందని తెలిసింది. వారిని ఇప్పటికే బ్యాంక్ అకౌంట్ కేవైసీ పూర్తి చేసుకోవాలని చెప్పింది. అయితే కేవైసీ పూర్తి కాకుంటే నిధులు జమ చేయలేమని వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు. కానీ అర్హులైన వారందరికీ ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. అర్హత ఉండి అన్నదాత పథకం అందకపోతే గ్రామ, వార్డు సచివాలయం ద్వారా ఫిర్యాదు చేయడానికి కొంత సమయం ఇచ్చే అవకాశముందని కూడా ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. తల్లికి వందనం పథకం తరహాలోనే అర్హులైన అందరికీ ఇవ్వాలని నిర్ణయించిన చంద్రబాబు అర్హులైన వారు ఫిర్యాదుకు నిధులు విడుదలయిన తేదీ తర్వాత కొంత సమయం ఇవ్వాలని నిర్ణయించారు.

# తిరుమల క్యూ లైన్ లోకి వెళ్తే బయటకు వచ్చేసరికి ఎంత టైమ్ పడుతుందో తెలిస్తే?




**హైదరాబాద్ పెన్ పవర్:**తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. ఆదివారం కావడంతో భక్తుల రద్దీ ఎక్కువగానే ఉంది. కంపార్ట్ మెంట్లన్నీ ఫుల్లయిపోయాయి. భక్తులు ఎక్కడ చూసినా తిరుమల వీధుల్లో కనిపిస్తున్నారు. వరసగా సెలవులు రావడంతో భక్తులు తిరుమలకు పోటెత్తారు. వేసవి సెలవులు ముగిసినప్పటికీ తిరుమలకు భక్తుల సంఖ్య ఏ మాత్రం తగ్గడం లేదు. తిరుమల శ్రీవారిని దర్శించుకునేందుకు భక్తులు బారులు తీరడంతో తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు బక్తులు ఇబ్బందులు పడకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నరు.

**సీజన్ తో సంబంధం లేకుండా...**

తిరుమలకు ఇప్పుడు సీజన్ తో సంబంధం లేకుండా రద్దీ కొనసాగుతుంది. ఒకప్పుడు విద్యాసంస్థలు ప్రారంభమయిన తర్వాత భక్తుల రద్దీ తక్కువగా ఉండేది. అంటే జూన్ రెండో వారం నుంచి భక్తుల రాక తగ్గుతుండేది. వేసవితో పాటు శుక్ర, శని, ఆదివారాలు భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుంది. ఈ మేరకు అంచనా వేసి తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు ముందస్తు ఏర్పాట్లు చేసుకుంటారు. కానీ మే 15వ తేదీ నుంచి తిరుమలలో భక్తుల రద్దీ ఎక్కువగా ఉందని వేల సంఖ్యలో తిరుమలకు ప్రతి రోజూ భక్తులు వస్తూనే ఉన్నారని అధికారులు చెబుతున్నారు.

**తెల్లవారు జామునుంచే...**

తెల్లవారు జామునుంచే భక్తుల రద్దీ కొనసాగుతుంది. ఈరోజు తిరుమలలోని వైకుంఠం క్యూ కాంప్లెక్స్ లోని అన్ని కంపార్ట్ మెంట్లు నిండిపోయి బయట శిలా తోరణం వరకూ భక్తుల క్యూ లైన్ విస్తరించింది. ఉచిత దర్శనం క్యూ లైన్ లోకి టోకెన్లు లేకుండా ప్రవేశించే భక్తులకు శ్రీవారి దర్శనం ఇరవై నాలుగు గంటల సమయం పడుతుందని తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు తెలిపారు. టైమ్ స్లాట్ దర్శనం భక్తులకు ఏడు గంటల సమయం పడుతుంది. మూడు వందల రూపాయల ప్రత్యేక దర్శనం టిక్కెట్లను కొనుగోలు చేసిన భక్తులకు శ్రీవారి దర్శనం ఐదు గంటలకుపైగానే సమయం పడుతుంది. నిన్న తిరుమల శ్రీవారిని 90,087 మంది భక్తులు దర్శించుకున్నారు. వీరిలో 41,891 మంది భక్తులు తలనీలాలను సమర్పించుకున్నారు.

నిన్న తిరుమలకు రికార్డు స్థాయిలో 4.30 కోట్ల రూపాయల ఆదాయం వచ్చిందని అధికారులు తెలిపారు.

# అప్పట్లో ఇరాక్ ను లొంగదీసిన ఆయుధాన్నే నేడు ఇరాన్ పై ప్రయోగించిన అమెరికా!

- అమెరికా అమ్ములపొదిలో కీలక అస్త్రం తోమహాక్ క్రూయిజ్ క్షిపణి
- మూడు దశాబ్దాలుగా అనేక యుద్ధాల్లో విజయవంతమైన వినియోగం
- సబ్‌సోనిక్ వేగంతో, తక్కువ ఎత్తులో ప్రయాణించే ప్రత్యేకత
- నౌకలు, జలాంతర్గాముల నుంచి ప్రయోగించే సౌలభ్యం
- ఇరాక్, లిబియా, సిరియా, తాజాగా ఇరాన్‌పై కూడా ప్రయోగం
- అధునాతన నేవిగేషన్ వ్యవస్థతో కచ్చితమైన లక్ష్య ఛేదన




హైదరాబాద్ పెన్ పవర్:ప్రపంచవ్యాప్తంగా దేశాలు సూపర్‌సోనిక్, హైపర్‌సోనిక్ క్షిపణుల అభివృద్ధిలో పోటీ పడుతున్న ప్రస్తుత తరుణంలో, అమెరికా మాత్రం కొన్ని దశాబ్దాలుగా ఒక సబ్‌సోనిక్ క్షిపణిపైనే ఎక్కువగా ఆధారపడుతోంది. అదే టోమహాక్ క్రూయిజ్ క్షిపణి. గతంలో ఇరాక్ యుద్ధంలో అమెరికా ప్రయోగించిన తొలి ఆయుధం కూడా ఇదే కావడం గమనార్హం. ఇరాన్ అణు కేంద్రాలపై దాడికి బంకర్ బస్టర్ బాంబుల గురించి ప్రపంచవ్యాప్తంగా చర్చ జరుగుతుండగా, టోమహాక్ క్షిపణి తన పని తాను నిశ్శబ్దంగా పూర్తి చేసింది. సుమారు మూడు దశాబ్దాలకు పైగా అనేక యుద్ధాల్లో అమెరికా సైన్యం అత్యధికంగా విశ్వసించిన ఆయుధాల్లో టోమహాక్ ఒకటి. ఇరాక్, సిరియా, లిబియా, గల్ఫ్ దేశాలు, యెమెన్ వంటి అనేక సమస్యాత్మక ప్రాంతాల్లో అమెరికా ఈ క్షిపణిని విరివిగా ఉపయోగించింది. ప్రయోగించిన ప్రతీసారి ఇది తన లక్ష్యాలను విజయవంతంగా ఛేదించిందని నివేదికలు తెలియజేస్తున్నాయి.

**సముద్రం నుంచి శత్రు స్థావరాలపైకి!**

టోమహాక్ మిస్సైల్‌ను సముద్రంలోని యుద్ధనౌకలు, జలాంతర్గాముల నుంచి శత్రువుల భూస్థావరాలపైకి ప్రయోగించేలా రూపొందించారు. దీని తయారీ ఆలోచన 1970లలో ప్రచ్ఛన్న యుద్ధ సమయంలో తెరపైకి వచ్చింది. జనరల్ డైనమిక్స్ సంస్థ దీనిని అభివృద్ధి చేయగా, 1983 నాటికి ఇది అమెరికా సైనిక దళాల అమ్ములపొదిలో చేరింది. బూస్టర్‌ను మినహాయిస్తే, ఈ క్షిపణి పొడవు 5.6 మీటర్లు ఉంటుంది. ఇది సుమారు 1600 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను కూడా ఛేదించగలదు. గంటకు 880 కిలోమీటర్ల వేగంతో (సబ్‌సోనిక్) ప్రయాణిస్తుంది. భూ ఉపరితలానికి కేవలం 30 నుంచి 35 మీటర్ల ఎత్తులో ప్రయాణించే సామర్థ్యం ఉండటం వల్ల, ఇది లక్ష్యానికి అత్యంత సమీపంగా వచ్చే వరకు శత్రు రాడార్లు దీనిని గుర్తించడం కష్టం. అందువల్లే ఇది చాలా యుద్ధాల్లో నమ్మకమైన అస్త్రంగా పేరుతెచ్చుకుంది. ఈ క్షిపణి సుమారు 450 కిలోల బరువైన సంప్రదాయ వార్‌హెడ్‌ను మోసుకెళ్లగలదు. అమెరికా వద్ద ఉన్న 140 యుద్ధనౌకలు, జలాంతర్గాములలో దీనిని ప్రయోగించే ఏర్పాట్లు ఉన్నాయంటే, దీని ప్రాముఖ్యతను అర్థం చేసుకోవచ్చు.

**బాగ్దాద్ యుద్ధంలో తొలి అస్త్రం**

ఇరాక్‌పై అమెరికా చేపట్టిన 'ఆపరేషన్ డెజర్ట్ స్టార్మ్' యుద్ధంలో, బాగ్దాద్ నగరంపై ప్రయోగించిన మొట్టమొదటి ఆయుధం టోమహాక్ క్షిపణే. మొత్తం 42 రోజులపాటు సాగిన ఈ యుద్ధంలో అమెరికా మొత్తం 297 టోమహాక్ క్షిపణులను ప్రయోగించగా, వాటిలో 282 క్షిపణులు తమ లక్ష్యాలను కచ్చితంగా తాకాయి. కొన్నిసార్లు చాలా ఎక్కువ ఎత్తు నుంచి, మరికొన్నిసార్లు తక్కువ ఎత్తు నుంచి ప్రయాణిస్తూ ఇవి శత్రువులను గందరగోళానికి గురిచేసి బాగ్దాద్‌పై విరుచుకుపడ్డాయి. ఒక్కో టోమహాక్ క్షిపణి ఖరీదు సుమారు 2 మిలియన్ డాలర్ల వరకు ఉంటుందని అంచనా.

**అధునాతన నేవిగేషన్ వ్యవస్థ**

ఈ క్షిపణిలో అత్యంత ఆధునాతనమైన స్మార్ట్ నేవిగేషన్ వ్యవస్థలు ఉన్నాయి. జీపీఎస్, ఇనర్షియల్ నేవిగేషన్ సిస్టమ్ (ఐఎన్ఎస్) వంటి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఇది ఉపయోగించుకుంటుంది. అంతేకాకుండా, దీనిలో ఉండే టెర్రైన్ కాంటూర్ మ్యాచింగ్ (%జు=జువీ%) వ్యవస్థ, ముందుగా లోడ్ చేసిన మ్యాపులను అనుసరిస్తూ, భూమిపై వాస్తవంగా ఉన్న చిత్రాలను పోల్చుకుంటూ లక్ష్యం వైపు కచ్చితత్వంతో దూసుకెళ్తుంది. అత్యాధునిక డేటా లింక్‌లు కూడా దీనికి ఉండటం వల్ల, ప్రయాణ మార్గమధ్యంలో దీని దిశను మార్చవచ్చు లేదా అవసరమైతే మిషన్‌ను రద్దు చేసే సౌలభ్యం కూడా ఉంది.

## శాశ్వతంగా గుర్తుండిపోయేలా దెబ్బకొడతాం..

# అమెరికాకు ఇరాన్ మంత్రి వార్నింగ్




హైదరాబాద్ పెన్ పవర్:ఫోర్డో సహా తమ దేశంలోని మూడు అణుకేంద్రాలపై దాడులు చేయడం ద్వారా అమెరికా తీవ్రమైన నేరానికి పాల్పడిందని ఇరాన్ విదేశాంగ మంత్రి సయ్యద్ అబ్బాస్ ఆరోపించారు. తాము శాంతియుతంగా ఏర్పాటు చేసుకుంటున్న అణు కేంద్రాలపై అమెరికా దాడులు చేయడాన్ని ఆయన ఖండించారు. అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించి దాడులు చేసిన అమెరికాకు తగిన గుణపాఠం చెబుతామని స్పష్టం చేశారు. ఈ దాడులకు ప్రతీకారంగా తాము చేయబోయే గాయం అమెరికాకు శాశ్వతంగా గుర్తుండిపోతుందని ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఐక్యరాజ్య సమితి భద్రతా మండలిలో శాశ్వత సభ్యదేశమైన అమెరికా ఇలా నేరపూరితంగా ప్రవర్తించడం సరికాదన్నారు. ఇటువంటి నేరపూరిత ప్రవర్తన ఉన్న అగ్రరాజ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని ఐరాసలోని సభ్యులకు అబ్బాస్ సూచించారు. యూఎన్ చార్టర్ ప్రకారం.. ఆత్మరక్షణ హక్కును వినియోగించుకుంటూ ఇరాన్ తన సార్వభౌమత్వాన్ని, ప్రజలను రక్షించుకోవడానికి అవసరమైన అన్ని చర్యలూ తీసుకుంటుందని తెలిపారు. అమెరికా ప్రవర్తనను ఖండించాలని ప్రపంచ దేశాలకు అబ్బాస్ పిలుపునిచ్చారు.

# హైదరాబాద్ ఆర్మీ కాలేజిలో ఆగంతుకుల కలకలం!

- హైదరాబాద్ ఆర్మీ కాలేజీలోకి నకిలీ ఐడీలతో నలుగురి చొరబాటు
- తాము ఎయిర్‌ఫోర్స్ అధికారులమని నమ్మించే విఫలయత్నం
- ఆర్మీ క్యాంటీన్‌లో ఉద్యోగాల పేరిట మోసమని పోలీసుల నిర్ధారణ
- ప్రధాన సూత్రధారి బీహార్‌కు చెందిన ఆశిష్ కుమార్
- ఉగ్రకోణం లేదని స్పష్టం చేసిన నార్త్ జోన్ డీసీపీ రష్మి
- నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించిన పోలీసులు

హైదరాబాద్ పెన్ పవర్:హైదరాబాద్‌లోని తిరుమలగిరి ఆర్మీ ఇంజనీరింగ్ కళాశాలలోకి నలుగురు వ్యక్తులు నకిలీ గుర్తింపు కార్డులతో అక్రమంగా ప్రవేశించడం కలకలం రేపింది. తాము ఎయిర్‌ఫోర్స్ అధికారులమని నమ్మబలికి, నకిలీ ఐడీ కార్డులు చూపించి లోనికి ప్రవేశించిన వీరిని ఆర్మీ సిబ్బంది పట్టుకుని పోలీసులకు అప్పగించారు. పోలీసులు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ ఘటనపై నార్త్ జోన్ డీసీపీ రష్మి పెరుమాళ్ మీడియాకు వివరాలు వెల్లడించారు.

**డీసీపీ వెల్లడించిన వివరాలు**

తిరుమలగిరి ఆర్మీ కళాశాలలోకి నలుగురు వ్యక్తులు అక్రమంగా చొరబడిన ఘటనపై దర్యాప్తు కొనసాగుతోందని డీసీపీ రష్మి పెరుమాళ్ తెలిపారు. "నార్త్ జోన్ పరిధిలో అనేక మిలటరీ, ఆర్మీ ప్రాంతాలున్నాయి. ఇది దేశ భద్రతకు సంబంధించిన సున్నితమైన అంశం కాబట్టి, మీడియా సంయమనం పాటించాలి" అని ఆమె కోరారు. ఈ కేసులో ఎలాంటి ఉగ్రవాద కోణం లేదని ఆమె స్పష్టం చేశారు. "ప్రధాన నిందితుడు ఆశిష్ కుమార్, బీహార్‌కు చెందిన వ్యక్తి. ప్రస్తుతం హైదరాబాద్‌లో పనిచేస్తున్నాడు. ఇతను గతంలో క్యాంటీన్ నిర్వహించిన అనుభవం ఉంది. ఆర్మీ కళాశాల క్యాంటీన్‌లో ఉద్యోగాలు ఇప్పిస్తానని నమ్మించి, తనతో పాటు వచ్చిన మిగతా ముగ్గురిని ఆశిష్ మోసం చేశాడు. వారి దగ్గర నుంచి కమీషన్ కూడా తీసుకున్నాడు" అని డీసీపీ వివరించారు. ఆర్మీ కళాశాల ప్రాంగణంలో ఈ నలుగురు ఫోటోలు తీస్తుండగా ఆర్మీ సిబ్బంది గమనించి పట్టుకున్నారని తెలిపారు. ఆశిష్ కుమార్‌పై గతంలో బీహార్‌లో కూడా ఇలాగే ఓ మిలటరీ ప్రాంతంలోకి అక్రమంగా చొరబడిన కేసు నమోదైందని డీసీపీ రేష్మి వెల్లడించారు. "అన్ని కోణాల్లోనూ కేసును దర్యాప్తు చేస్తున్నాం. ఇలాంటి సున్నితమైన కేసుల దర్యాప్తులో మీడియా పోలీసులకు సహకరించాలి" అని ఆమె విజ్ఞప్తి చేశారు.

ఈ ఘటనతో ఆర్మీ కళాశాల పరిసరాల్లో భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. నిందితుల నుంచి స్వాధీనం చేసుకున్న నకిలీ ఐడీ కార్డులు, ఇతర ఆధారాలపై పోలీసులు లోతుగా విచారణ జరుపుతున్నారు.



# ఈ ఐదు ఆహారాలలో క్యాన్సర్ కారక పదార్థం!

- పిండి పదార్థాలను అధిక వేడిలో వండినప్పుడు అక్రిలమైడ్ ఏర్పడుతుంది
- బంగాళాదుంప చిప్స్, ఫ్రెంచ్ ఫ్రైస్‌లో అక్రిలమైడ్ అధికం
- ప్యాకేజ్డ్ బిస్కెట్లు, కుకీలలోనూ ఈ రసాయనం ఉండొచ్చు
- మాడిపోయిన బ్రెడ్ టోస్ట్ కూడా ప్రమాదకరమే
- కాఫీ గింజలను వేయించేటప్పుడు అక్రిలమైడ్ ఉత్పత్తి అవుతుంది




**హైదరాబాద్ పెన్ పవర్:**మన దైనందిన జీవితంలో తీసుకునే అనేక సాధారణ ఆహార పదార్థాలలో అక్రిలమైడ్ అనే రసాయనం ఉంటుందని తెలిస్తే ఆశ్చర్యపోవాల్సిందే. ముఖ్యంగా పిండి పదార్థాలు కలిగిన ఆహారాన్ని అధిక ఉష్ణోగ్రతల వద్ద వేయించడం, బేకింగ్ చేయడం లేదా రోస్టింగ్ చేయడం వంటి పద్ధతుల్లో వండినప్పుడు ఇది తయారవుతుంది. అక్రిలమైడ్‌కు, క్యాన్సర్‌కు మధ్య ఉన్న సంబంధంపై శాస్త్రవేత్తలు ఇంకా లోతైన అధ్యయనాలు చేస్తున్నప్పటికీ, దీనికి తరచుగా గురికావడాన్ని తగ్గించుకోవాలని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. వంట చేసే పద్ధతుల్లో కొన్ని చిన్నపాటి మార్పులు చేసుకుంటే, ఆహారపు రుచిలో పెద్దగా తేడా లేకుండానే అక్రిలమైడ్ మోతాదును తగ్గించుకోవచ్చని వారు సూచిస్తున్నారు. అక్రిలమైడ్ సాధారణంగా ఎక్కువగా ఏర్పడే కొన్ని ఆహార పదార్థాలు, వాటిని సురక్షితంగా ఆస్వాదించే పద్ధతులు ఇక్కడ ఉన్నాయి.

**కరకరలాడే స్నాక్స్ మరియు ఫ్రైస్**

బంగాళాదుంప చిప్స్, ఫ్రెంచ్ ఫ్రైస్, ఇతర నూనెలో బాగా వేయించిన స్నాక్స్ ఈ జాబితాలో మొదటి స్థానంలో ఉంటాయి. బంగాళాదుంపలను అధిక వేడి వద్ద వేయించినప్పుడు లేదా బేక్ చేసినప్పుడు, వాటిలోని సహజ చక్కెరలు అమైనో ఆమ్లాలతో చర్య జరిపి అక్రిలమైడ్‌ను ఉత్పత్తి చేస్తాయి. పదార్థం ఎంత ఎక్కువగా వేగి, ఎంత ముదురు రంగులోకి మారితే, అంత ఎక్కువ అక్రిలమైడ్ ఉంటుంది. వీటికి బదులుగా ఉడికించిన లేదా ఎయిర్-ఫ్రై చేసిన వాటిని ఎంచుకోవడం, మరీ ఎక్కువగా వేగించకపోవడం ద్వారా దీని ప్రభావాన్ని తగ్గించుకోవచ్చు.

**ప్యాకేజ్డ్ బిస్కెట్లు మరియు కుకీలు**

వీటిని తరచుగా అధిక ఉష్ణోగ్రతల వద్ద బేక్ చేస్తారు. వీటిలో అక్రిలమైడ్‌తో పాటు, అదనపు ప్రిజర్వేటివ్‌లు, శుద్ధి చేసిన చక్కెర కూడా ఉండవచ్చు. ఇవి తినడానికి రుచిగా, కరకరలాడుతూ ఉన్నప్పటికీ, తరచుగా తీసుకోవడం ఆరోగ్యానికి అంత మంచిది కాదు. టీతో పాటు బిస్కెట్ తినే అలవాటు ఉంటే... బయట కొనుగోలు చేసిన, బాగా వేగిన వాటికి బదులుగా ఇంట్లో తయారుచేసుకున్న లేదా తక్కువగా బేక్ చేసిన వాటిని ప్రయత్నించడం మేలు.

**మాడిన టోస్ట్ మరియు బాగా వేగిన బ్రెడ్**

టోస్ట్ మీద బంగారు రంగులో ఉండే పొర చూడటానికి బాగానే అనిపించవచ్చు, కానీ మరీ ఎక్కువగా వేగించడం వల్ల ఎక్కువ అక్రిలమైడ్ ఏర్పడుతుంది. బ్రెడ్‌ను లేతగా టోస్ట్ చేసుకోవడం, బాగా నల్లగా లేదా మాడిపోయినట్లు కనిపించే వాటిని తినకపోవడం ఉత్తమం. తక్కువగా టోస్ట్ చేసిన హోల్‌గ్రెయిన్ బ్రెడ్‌లు ఫైబర్ కోసం మంచివి, అలాగే అక్రిలమైడ్ కూడా తక్కువగా ఉంటుంది.

**కాఫీ**


ఆశ్చర్యకరంగా కాఫీలో కూడా అక్రిలమైడ్ ఉంటుంది. కాఫీ గింజలను వేయించే (రోస్టింగ్) ప్రక్రియలో ఇది ఏర్పడుతుంది. దీనివల్ల కాఫీని పూర్తిగా మానేయాల్సిన అవసరం లేదు, కానీ మితంగా తీసుకోవడం, ఇంట్లో గింజలను అతిగా వేయించకపోవడం మంచిది. కోల్డ్ బ్రూ కాఫీలు, లైట్ రోస్ట్ కాఫీలలో అక్రిలమైడ్ స్థాయిలు తక్కువగా ఉండవచ్చని నిపుణులు చెబుతున్నారు.

**ప్యాకేజ్డ్ సీరియల్స్**

మొక్కజొన్న (కార్న్) లేదా గోధుమలతో తయారుచేసి, మంచి కరకరలాడే స్వభావం కోసం అధిక ఉష్ణోగ్రతల వద్ద వేయించిన (టోస్ట్ చేసిన)
లేదా బేక్ చేసిన సీరియల్స్‌లో అక్రిలమైడ్ ఏర్పడే ఆస్కారం ఉందని అధ్యయనాలు తెలుపుతున్నాయి. ఆహార పదార్థాలను ఎక్కువ వేడికి గురిచేసినప్పుడు, వాటిలోని చక్కెరలు, అమినో ఆమ్లాల మధ్య జరిగే రసాయనిక చర్యల వల్ల అక్రిలమైడ్ ఉత్పత్తి అవుతుంది. ఇది ఆరోగ్యానికి అంత మంచిది కాదని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

ఆహారపు అలవాట్లలో ఇటువంటి చిన్నపాటి జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా అక్రిలమైడ్ వంటి హానికర రసాయనాల ప్రభావం నుండి మన ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు.

# జూరాల గేట్లు ఎత్తివేత... శ్రీశైలం జలాశయానికి వరద పోటు





**హైదరాబాద్ పెన్ పవర్:**మహారాష్ట్రలో కురుస్తున్న భారీ వర్షాలు తెలుగు రాష్ట్రాల జలాశయాలపై ప్రభావం చూపుతున్నాయి. మహారాష్ట్రలో వరద ఉధృతి పెరగడంతో .. నీటి ప్రవాహం దిగువకు రావడం వలన... తెలంగాణ లోని ప్రాజెక్టులు నిండుకుండను తలపిస్తున్నాయి. జూరాల.. శ్రీశైలం జలాశయాలు వరదతో నిండుతు న్నాయి. జూరాల డ్యాం నిండిపోవడంతో అధికారులు గేట్లు ఎత్తారు. దీంతో వరద నేరుగా శ్రీశైలం జలాశయానికి చేరుతుంది. ప్రస్తుతం జూరాల నుంచి శ్రీశైలానికి 60 వేల 587 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుండగా.. వర్షాల తీవ్రతతో , ఎగువ ప్రాంతాల నుంచి వచ్చిన వరద నీటికి నిదర్శనం. డ్యామ్ నుంచి ప్రస్తుతానికి నీటిని వదలడంలేదని తెలిపారు .

శ్రీశైలం జలాశయానికి పెరుగుతున్న ఇన్‌ఫ్లో ప్రస్తుతం శ్రీశైలం పూర్తిస్థాయి నీటిమట్టం 854.20 అడుగులకు చేరింది. శ్రీశైలం జలాశయం నీటి నిల్వ సామర్థ్యం 215.7080 టీఎంసీలు, ప్రస్తుతం 89.7132 టీఎంసీలకు చేరిందని అధికారులు వివరించారు.

**విద్యుత్ ఉత్పత్తిపై ప్రభావం**

శ్రీశైలం డ్యామ్ కుడి మరియు ఎడమ వైపు ఉన్న విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు ప్రస్తుతం నిలిపివేశారు. ఇది ఒకవైపు ముందు జాగ్రత్తగా తీసుకున్న చర్య కాగా, మరోవైపు నీటి మట్టం పెరిగే దాకా విద్యుత్ ఉత్పత్తిని తిరిగి ప్రారంభించే అవకాశం ఉన్నదని అధికారులు తెలిపారు.

# నెల్లూరు వీఆర్ హైస్కూలు పునరుద్ధరణ... మంత్రి నారా లోకేశ్ స్పందన

- నెల్లూరు విఆర్ హైస్కూల్ అభివృద్ధిపై మంత్రి నారాయణకు లోకేశ్ అభినందన
- రెండున్నర శతాబ్దాల చరిత్ర కలిగిన పాఠశాల పునరుద్ధరణ
- డిజిటల్, ఆధునిక హంగులతో స్కూల్‌కు కొత్త రూపు
- గతంలో మూతపడిన స్కూల్‌లో ఇప్పుడు అడ్మిషన్లు పూర్తి
- ఏపీ మోడల్ విద్యకు 'నారాయణ మాస్టారు' సహకారం అభినందనీయమన్న లోకేశ్



**హైదరాబాద్ పెన్ పవర్:**నెల్లూరు నగరంలో రెండున్నర శతాబ్దాల సుదీర్ఘ చరిత్ర కలిగిన వెంకటగిరి రాజా వారి (విఆర్) ఉన్నత పాఠశాలను పూర్తిస్థాయి మౌలిక సదుపాయాలతో అభివృద్ధి చేసిన రాష్ట్ర మంత్రి పొంగూరి నారాయణను విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ మనస్ఫూర్తిగా అభినందించారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా ద్వారా తన స్పందనను తెలియజేశారు. మంత్రి నారాయణ ఎంతో పట్టుదలతో, ఆయన విద్యాభ్యాసం చేసిన పాఠశాలను పూర్తిస్థాయిలో డిజిటల్ మయం చేసి, అత్యాధునిక హంగులతో తీర్చిదిద్దారని లోకేశ్ ప్రశంసించారు. గత ప్రభుత్వ హయాంలో నిర్వహణ లోపాలతో మూసివేసిన ఈ చారిత్రక పాఠశాలలో ప్రస్తుతం అడ్మిషన్లు పూర్తయ్యాయని బోర్డు పెట్టే పరిస్థితి రావడం నిజంగా గొప్ప మార్పునకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ఇది విద్యాభివృద్ధి పట్ల ప్రస్తుత ప్రభుత్వ నిబద్ధతను తెలియజేస్తోందని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఒక ఆదర్శవంతమైన విద్యా వ్యవస్థను రూపొందించేందుకు గత ఏడాది కాలంగా తాను చేస్తున్న కృషికి, మంత్రి 'నారాయణ మాస్టారు' అందిస్తున్న సహకారం ఎంతో ప్రశంసనీయమని లోకేశ్ ఈ సందర్భంగా కొనియాడారు. విద్యారంగంలో నారాయణ గారి అనుభవం, మార్గనిర్దేశం రాష్ట్ర విద్యా వ్యవస్థ బలోపేతానికి ఎంతగానో దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.


# వయసుకు మైనర్లు.. న్యూడ్ కాల్స్, బ్లాక్ మెయిలింగ్.. లైంగిక వేధింపులు..



**హైదరాబాద్ పెన్ పవర్:**స్మార్ట్ ఫోన్ పుణ్యమా అని.. పిల్లలు వయసుకు మించిన పనులు చేస్తూ జీవితాలనే నాశనం చేసుకుంటున్నారు. వీడియో గేమ్స్, ఇన్స్టాగ్రామ్ రీల్స్, బెట్టింగ్ అప్స్ అంటూ నాశనం అయ్యేటోళ్లు కొంతమంది అయితే.. న్యూడ్ కాల్స్, సెక్స్ చాట్ అంటూ వయసుకు మించిన పనులు చేసి మరికొంతమంది నాశనం అవుతున్నారు. ఇలాగే ఆదిలాబాద్ జిల్లాలో పలువురు మైనర్లు కటకటాల పాలయ్యారు. ఇందుకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి. ఆదిలాబాద్ జిల్లా,గుడిహథ్నూర్ లో మైనర్ పై లైంగిక వేధింపులకు పాల్పడిన ఎనిమిది మందిని అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించారు పోలీసులు. అమ్మాయి తో న్యూడ్ కాల్ మాట్లాడిన బాలుడు ఆ న్యూడ్ కాల్ రికార్డు ను తన స్నేహితులకు పార్వర్డ్ చేశాడు. తన స్నేహితులతో కలిసి బాధితురాలిని మానసికంగా వేధించారు. స్నేహితులతో కలిసి బాధితురాలిని లైంగికంగా వేధించారు నిందితులు.

వేధింపులు తాళలేక పోలీసులను ఆశ్రయించింది బాధితురాలు. బాధితురాలి ఫిర్యాదుతో నిందితులపై పోక్సో కేసు నమోదు చేశారు గుడియత్నూర్ పోలీసులు.ఇచ్చోడ పోలీసులు, షీ టీం బృందం కలిసి స్పెషల్ ఆపరేషన్ నిర్వహించి.. నిందితులను అదుపులోకి తీసుకున్నారు. నిందితులలో ఇద్దరు మైనర్లు, ఆరుగురు మేజర్లు ఉన్నట్లు తెలిపారు పోలీసులు. నిందితుల వద్ద నుండి ఏడు మొబైల్ ఫోన్ లు స్వాధీనం చేసుకున్నారు పోలీసులు.

# హాట్ టాపిక్... ఫోర్డ్ విషయంలో ఇరాన్ ముందే జాగ్రత్త పడిందా?



**హైదరాబాద్ పెన్ పవర్:**అమెరికా బీ-2 స్పిరిట్ బాంబర్లతో ఇరాన్ పై విరుచుకుపడిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా.. అత్యంత కీలకమైన ఫోర్డ్తో తో పాటు నతాంజ్, ఇస్ఫాహన్ అణుకేంద్రాలపై భారీ దాడులకు పాల్పడింది. ఈ విషయాన్ని ట్రంప్ స్వయంగా ప్రకటించారు. ఈ నేపథ్యంలో.. దాడులకంటే ముందే ఫోర్డ్ విషయంలో ఇరాన్ జాగ్రత్త పడిందా అనే చర్చ తెరపైకి వచ్చింది.

అవును... ఇరాన్ లో అత్యంత కీలకమైన ఫోర్డ్తో అణుశుద్ధి కేంద్రాన్ని తాము సంపూర్ణంగా నాశనం చేశామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వెల్లడించారు. దానిపై ఏకంగా ఆరు బంకర్ బస్టర్ బాంబులను ప్రయోగించామని తెలిపారు. అయితే... అమెరికా దాడి చేసే సమయానికే ఫోర్డ్తో నుంచి కీలక పరికరాలు, యురేనియాన్ని ఇరాన్ తరలించేసినట్లు అనుమానిస్తున్నారు.

ఈ అనుమానానికి కారణం ఉపగ్రహ చిత్రాలు అని చెబుతున్నారు. ఇందులో భాగంగా... జూన్ 19-20 రాత్రి ఉపగ్రహ చిత్రాల్లో ఫోర్డ్తో అణుశుద్ధి కేంద్రం వద్ద భారీ సంఖ్యలో ట్రక్కులు ఇతర వాహనాలు బారులు తీరి కనిపించాయి. ఈ క్రమంలో.. జూన్ 19న సుమారు 16 కార్గో ట్రక్కులు అణు కేంద్రం సొరంగంలోకి ప్రవేశించేందుకు సిద్ధంగా ఉన్నట్లు కనిపిస్తున్నాయి.ఇదే సమయంలో... ప్రధాన కేంద్రంలోకి వెళ్లే మార్గంలో కొన్ని బుల్డోజర్లు కూడా కనిపించాయి. ఈ నేపథ్యంలో ఈ కేంద్రంపై కచ్చితంగా దాడి జరగొచ్చనే అంచనాలతో ఇరాన్ ముందు జాగ్రత్త చర్యలు తీసుకుందని.. ఇందులో భాగంగానే ఫోర్డ్తో లోని కీలకమైన సామగ్రిని, యురేనియం నిల్వలను సురక్షిత ప్రాంతానికి తరలించేసి ఉంటుందని తరలించేసినట్లు అనుమానిస్తున్నారు.

కాగా... అత్యంత కీలకంగా చెప్పే ఫోర్డ్తో అణు స్థావరం టెహ్రాన్ నగరానికి 100 కిలోమీటర్ల దూరం ఉంది. ఇక్కడ యురేనియం శుద్ధి చేస్తారు. దీన్ని ఓ పర్వతానికి అడుగు భాగాన నిర్మించారు. ఇది ఇరాన్ లోని 'ఇరాన్ రివల్యూషనరీ గార్డ్ కోర్' (ఐ.ఆర్.జీ.సీ) ఆధీనంలోని క్షిపణి కేంద్రంలో ఉంటుంది.దీని నిర్మాణం 2007లో మొదలైందని అంతర్జాతీయ అణుశక్తి సంస్థ (ఐఏఈఏ) చెబుతోంది. అమెరికా, దాని మిత్రదేశాలకు 2009 వరకు ఈ కేంద్రం ఉన్నట్టు సమాచారం లేదట. దీని లొకేషన్ ఇజ్రాయెల్ కు పెను సవాల్ గా మారిందని అంటారు. ఇక్కడ ప్రతి మూడు నెలలకు సుమారు 60 శాతం శుద్ధి చేసిన 166 కిలోల యురేనియాన్ని ఉత్పత్తి చేసే అవకాశం ఉంది!

## హైదరాబాద్ అబ్దుల్లాపూర్మెట్?లో విషాదం.. చెరువులో పడి ఇద్దరు మృతి.. కాపాడబోతే ప్రాణం పోయింది..



**హైదరాబాద్ పెన్ పవర్:** అబ్దుల్లాపూర్మెట్?లో విషాద ఘటన జరిగింది. అనాజ్?పూర్ చెరువులో పడి దురదృష్టవశాత్తూ ఇద్దరు మృతి చెందిన ఘటన స్థానికంగా విషాదం నింపింది. ప్రణీత అనే 12 ఏళ్ల బాలిక కాలు జారి చెరువులో పడింది. ప్రణీతను కాపాడబోయి ఇంద్రసేనా రెడ్డి(20) అనే యువకుడు మృతి చెందాడు. కూతురిని కాపాడబోయి నీటిలో మునిగిన తండ్రిని స్థానికులు కాపాడారు. ఆదిలాబాద్ జిల్లాలో కూడా ఇలాంటి హృదయ విదారక ఘటనే జరిగింది. గుడిహథ్నూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సీలింగ్ ఫ్యాన్ ఊడిపడి రెండు రోజుల క్రితం పుట్టిన పాపకు తీవ్ర గాయాలయ్యాయి.సీలింగ్ ఫ్యాన్ ఉన్నట్టుండి పాపపై ఊడి పడింది. పాపకు తీవ్రమైన గాయాలు కావడంతో చికిత్స కోసం రిమ్స్ అసుపత్రికి తరలించారు. కోద్దిగూడ గ్రామానికి చెందిన పాయల్ అనే మహిళ రెండు రోజుల క్రితం పాపకు జన్మనిచ్చింది. ఇంతలోనే పాప తీవ్ర గాయాలపాలైన పరిస్థితి రావడంతో ఆ కుటుంబం కుమిలిపోయింది. పాప అపాయం నుంచి బయటపడాలని ఈ విషయం తెలిసిన వాళ్లు కోరుకున్నారు.


## సింగయ్య మృతి కేసు.. పోలీసుల అదుపులో కారు డ్రైవర్.. A2గా వైసీపీ అధినేత

**హైదరాబాద్ పెన్ పవర్:**ఏపీ పాలిటిక్స్?లో ప్రస్తుతం చర్చనీయాంశంగా మారిన జగన్ పల్నాడు పర్యటనలో కీలక పరిణామం చోటుచేసుకుంది. కారు డ్రైవర్ రమణారెడ్డిని పోలీసుల అదుపులోకి తీసుకున్నారు. జగన్ పర్యటనలో కారు కింద పడి సింగయ్య అనే వృద్ధుడు మృతి చెందిన కేసులో అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. కారు నెంబర్ AP 40 DS 2349గా పోలీసులు గుర్తించారు. ఈ కేసులో A1గా డ్రైవర్ రమణారెడ్డి, A2గా జగన్, A3గా కారు యజమానిని చేర్చాలని నిర్ణయించారు. వైసీపీ పేరిట జగన్ OSD కృష్ణమోహన్‌రెడ్డి ఈ కారును కొనుగోలు చేసినట్లు తెలిసింది. ప్రమాదం జరిగినరోజు 304A సెక్షన్‌పై కేసు నమోదైంది. జగన్ కారు కింద సింగయ్య మృతి చెందినట్లు పోలీసులు చెప్పడం గమనార్హం. FIRలో అదనంగా 304 పార్ట్-2 సెక్షన్ చేర్చే అవకాశం కూడా ఉంది. BNS సెక్షన్ 105 కింద కేసు నమోదు చేయాలని కూడా ఏపీ పోలీసులు భావిస్తున్నారు. ఏపీ రాజకీయాల్లో శనివారం నుంచి సోషల్ మీడియాలో వైరల్ అయిన ఒక వీడియోపై హాట్ హాట్ డిబేట్లు జరుగుతున్న సంగతి తెలిసిందే. జగన్ కాన్వాయ్ ఒక వృద్ధుడిని నిర్ధాక్షిణ్యంగా తొక్కి చంపేసిందని టీడీపీ, అది ఏఐ వాడుకుని చేసిన కల్పిత వీడియో అని.. ఆ వృద్ధుడు పడింది జగన్ కాన్వాయ్ కింద కాదని వైసీపీ సోషల్ మీడియాలో యుద్ధం చేసుకుంటున్నాయి. సింగయ్య జగన్ కాన్వాయ్ కింద పడలేదని పోలీసులే చెప్పారని వైసీపీ, వైఎస్ జగన్ కారు కింద సింగయ్య పడినట్లు గుంటూరు ఎస్పీ సతీష్ కుమార్ నిర్ధారించారని టీడీపీ ఒకరిపై ఒకరు సోషల్ మీడియాలో దుమ్మెత్తిపోసుకుంటున్నారు. ఈ సమయంలో పోలీసులు జగన్ కారు డ్రైవర్ ను అదుపులోకి తీసుకోవడం, ఈ కేసులో వైసీపీ అధినేత జగన్?ను A2 నిందితుడిగా చేర్చడంతో ఆంధ్రప్రదేశ్?లో రాజకీయం మొత్తం ప్రస్తుతం ఈ పరిణామం చుట్టూనే తిరుగుతుండటం గమనార్హం.

# మహిళలకు కాళ్లకు పట్టీలు.. ఆచారమే కాదు.. సైంటిఫిక్ రీజన్ కూడా ఉంది..!

**హైదరాబాద్ పెన్ పవర్:**భారతీయ సంప్రదాయంలో బంగారాన్ని లక్ష్మీదేవి రూపంగా భావిస్తారు. అందువలన బంగారం పట్టీలను కాళ్లకు పెట్టుకోరు. అయితే పాదాలకు వెండి పట్టీలు ధరించడం గౌరవనీయమైన ఆచారంగా పరిగణించబడుతుంది. ఎందుకంటే ఇది అలంకరణ లో ఒక భాగం మాత్రమే కాదు.. దాని వెనుక అనేక మతపరమైన, శాస్త్రీయ, ఆయుర్వేద కారణాలు ఉన్నాయి. ఇప్పుడు వాటి గురించి తెలుసుకుందాం. . భారతీయ స్త్రీలు ధరించే ప్రతి ఆభరణానికి ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది. ముఖ్యంగా మహిళల కాళ్లకు ధరించే పట్టీలకు ఎంతో ప్రాముఖ్యత ఉంది. ఇవి కేవలం అందానికే కాదు... ఆరోగ్యం కూడా కలుగజేస్తాయని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. హిందూ మహిళలు అందంగా ఉండేందుకు వెండి పట్టీలను ధరిస్తారు. స్త్రీలు చిన్న పెద్ద అనే తేడా లేకుండా తమ పాదాలకు వెండి పట్టీలను ధరించడం తరచుగా కనిపిస్తుంది. ముఖ్యంగా పెళ్ళైన స్త్రీలు వెండి పట్టీలను ధరిస్తే వైవాహిక జీవితం ఆనందంగా ఉంటుందని నమ్ముతారు. వీటిని ధరించడం వల్ల ఇంటికి ఆనందం, శ్రేయస్సు, సంతోషం వస్తాయని పండితులు చెబుతున్నారు. ఇంకా వెండి పట్టీలను ధరించడం అదృష్టానికి చిహ్నంగా భావిస్తారు.





పురాణాల ప్రకారం వెండికి సానుకూల శక్తిని కలిగించడం.. చల్లదనం... శాంతి.. స్వచ్ఛతకు చిహ్నంగా భావిస్తారు. వెండి పట్టీలు ధరించడం వల్ల ఇంట్లోకి సానుకూల శక్తి వస్తుందని.. ప్రతికూల శక్తులు తొలగిపోతాయని నమ్ముతారు. పట్టీల గలగల అనే మధురమైన శబ్దం పర్యావరణాన్ని శుద్ధి చేస్తుంది. మనసుకు ప్రశాంతతను అందిస్తుంది.

ఇక సైంటిఫిక్? గా వెండి పట్టీలు ధరించడం వలన రక్త ప్రసరణను మెరుగుపడి... చీలమండలు దగ్గర పాదాలలోని కొన్ని బిందువులపై ఒత్తిడి పడుతుంది. ఇవి ఆక్యుప్రెషర్ సూత్రంపై పనిచేస్తాయి. పాదాలలో వాపు, నొప్పి మొదలైన సమస్యలను తగ్గిస్తుంది. అంతేకాకుండా మహిళల్లో హార్మోన్ల ప్రభావం ఎక్కువగా ఉంటుంది. వెండి పట్టీలు ధరించడం వలన హార్మోన్ ల సమతుల్యత ఏర్పడి .. ఇది ఋతు సమస్యలు, ఇతర హార్మోన్ల అసమతుల్యతల నుంచి ఉపశమనం కలిగిస్తుందని అనేక పరిశోధనలు వెల్లడించాయి.

వెండిలో వ్యాధి నిరోధకత శక్తి ఉంటుంది. అందుకే కొన్ని ఆయుర్వేద మందుల్లో వెండిని రసాయనంగా మార్చి కలుపుతారు. ఇంకా ఇందులో యాంటీ బాక్టీరియల్ , యాంటీ వైరల్ లక్షణాలు ఉన్నాయి. వెండిని పాదాలకు ధరించడం వల్ల శరీరాన్ని అనేక రకాల ఇన్ఫెక్షన్ల నుంచి రక్షిస్తుందని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. శరీర ఉష్ణోగ్రత నియంత్రించే లక్షణం వెండి లోహంలో ఉంటుంది. శీతలీకరణ లక్షణాలను కలిగి ఉంటుంది. ఇది శరీర ఉష్ణోగ్రతను నియంత్రించడంలో సహాయపడుతుంది.

జ్యోతిష్యం ప్రకారం చంద్రుడికి, శుక్ర గ్రహానికి వెండి ఆభరణాలకు సంబంధం కూడా ఉంది. చంద్రుడు మనస్సుకు కారకుడు, శాంతిని అందిస్తాడు. శుక్రుడు ప్రేమ, అందం, కళ, వైవాహిక ఆనందానికి కారకుడు. వెండి పట్టీలు ధరించడం వల్ల ఈ గ్రహాలు బలపడతాయి. అప్పుడు వివాహ జీవితంలో మాధుర్యం, శ్రేయస్సును తెస్తాయి. అందువల్ల వెండి పట్టీలు కేవలం ఒక ఆభరణం మాత్రమే కాదు.. అవి భారతీయ సంస్కృతిలో ఒక లోతైన సంప్రదాయంలో భాగం. దీని వెనుక మత విశ్వాసాలు, సైంటిఫిక్ రీజన్స్ ఉన్నాయి. ఇవి మహిళల అందాన్ని పెంచడమే కాదు.. మహిళలకు ఆరోగ్యం, అదృష్టాన్ని కూడా ప్రసాదిస్తాయి.

# ఆరుద్ర కార్తె: ఎర్రపురుగొస్తే.. చెరువులు.. కుంటలు నిండుతాయి..!




**హైదరాబాద్ పెన్ పవర్:**ఆరుద్ర కార్తె వచ్చిందంటే చాలు రైతన్నలు చెరువులు.. కుంటలవైపు చూస్తారు.. అవి ఎప్పుడు నిండుతాయా అని. మరో ముఖ్యవిషయం ఏంటంటే ఆరుద్ర కార్తెలో ఎర్రపురుగులు హల్? చల్? చేస్తాయి.. ఎర్ర పురుగు రైతుకు కనపడిందంటే సంతోషం అంతా ఇంతా కాదు..ఎవుసం తీరు మారినా.. రైతు చేత మారినా.. ఆరుద్రల రాక మారలేదు.. కార్తె బలం తగ్గలేదు.

తెలుగు పంచాగం ప్రకారం ఆరుద్ర కార్తె ల జ్యేష్ట మాసం... కృష్ణ పక్షం 22వ రోజున ఆరుద్ర నక్షత్రం ఘడియల్లో ప్రారంభమవుతుంది. ఈ ఏడాది (2025) ఆరుద్ర కార్తె జూన్ 22 ఆదివారం రోజున ఆరుద్ర కార్తె వచ్చింది. . ఆరుద్ర కార్తె పేరు వినగానే మొదట గుర్తుకొచ్చేవి ఆరుద్ర పురుగులే. వాతావరణం చల్లబడి , తొలకరి జల్లులు కురియగానే నల్లని నేలపై ఇవి ఎర్రని బొట్లుగా మెరుస్తూ కనిపిస్తాయి. వర్షాలు కురుస్తుండటంతో ...మృగశిర కార్తెలోనే ఆరుద్ర పురుగులు నేలపై తిరుగుతూ సందడి చేస్తూ.. రైతులకు ఆనందం కలిగిస్తుంటాయి. అన్నదాతలకు మేలు చేసే ఈ పర్యావరణ నేస్తాలు... ఇప్పటి తరానికి ఇవేవో తెలియదు.. కానీ పల్లెటూళ్లో ఉండే పెద్దవారికి ఓ 30 ఏళ్లు పైబడిన వారందరికీ ఆ పురుగులు ఏంటో అవి తీసుకొచ్చే మెసేజ్ ఎంటో స్పష్టంగా తెలుసు..

ఆరుద్ర కార్తెలో రైతులు పంటలు వేయడానికి అనుకూలమైన సమయంగా భావిస్తారు. ఈ సమయంలో వర్షాలు కురుస్తాయని, భూమి పంటలు వేయడానికి సిద్ధంగా ఉంటుందని నమ్మేతారు. ఆరుద్ర పురుగులు ... రైతులు దుక్కులు దున్నాక పొలాల్లో సందడి చేస్తాయి. వీటిని ఏ రైతు చంపడు.. ఎవ్వరినీ చంపనీయడు.. దేవతలకు , వరుణ దేవుడికి ప్రతిరూపంగా వీటిని భావించి కొలుస్తారు..

అలాంటి ఆరుద్ర పురుగులు వర్షాలు బాగపడి చెరువులు.. కుంటలు నిండుతాయనుకుంటే మనుషలకు కనిపిస్తాయి. ఈ పురుగులు గ్రామాల్లో కనిపించాయంటే రైతులు సంతోషంతో గంతులేస్తారు. ఎందుకంటే ఆరుద్ర పురుగులు కనిపించాయంటే చెరువులు , కుంటలు , ప్రాజెక్టులు నిండుతాయనే ధీమా రైతుల్లో నెలకొంటుంది.

ఆరుద్ర కార్తెతో రైతుల కళ్ళల్లో ఆనందం వెల్లివిరుస్తోంది. బీడువారిన నేతలపై తొలకరి జల్లులు పడగానే బిలబిలమంటూ ఆరుద్ర పురుగులు నేలపైకి వచ్చేస్తాయి. అలా ఆరుద్రపురుగులు నేలపై కనిపిస్తే ఆ సంవత్సరం వర్షాలు ఎక్కువగా కురుస్తాయనీ..రైతన్నలు చక్కగా వ్యవసాయం చేసుకోవచ్చని అంటారు.

అలా..ఆరుద్ర పురుగులకు , రైతులకు అవినాభావ సంబంధం ఉంది. ఎర్రగా , బొద్దుగా చూడ ముచ్చటగా ఉండే ఆరుద్ర పురుగు ఆగమనాన్ని రైతులు శు భసూచకంగా భావిస్తారు. ఇక వ్యవసాయం పనులు మొదలు పెట్టుకోవచ్చని ఆనందంగా పొలాలకేసి మళ్లుతారు. ఎర్రగా..బొద్దుగా..చక్కటి రంగులో మెరిసిపోయే ఈ అందమైన పురుగులు తొలకరి వర్షాలు కురవగానే కుప్పలు కుప్పలుగా కనిపించి కనువిందు చేస్తాయి. వ్యవసాయ పనులు మొదలు పెట్టేందుకు ఆరుద్ర కార్తె అనుకూలమైంది. ఈ కార్తెలో మాత్రమే కనబడే అరుదైన పురుగు ఆరుద్ర. అందుకే దాన్ని ఆరుద్ర పురుగు అంటారు. ఇవి ప్రకృతి నేస్తాలు. సాధారణంగా ఈ ఆరుద్ర పురుగులు ఆరుద్ర కార్తెలో కనిపిస్తాయి.మనిషి స్వార్థం కోసం విచ్చలవిలవిడి ఎరువులు , రసాయనాలు వాడుతూ పుడమి తల్లిని కాలుష్యకాసారంగా మారుస్తున్నాడు. దీంతో వీటి ఉనికికే ప్రమాదం ఏర్పడింది. ఈ ఆరుద్ర పురుగును కొన్ని చోట్ల.. పట్టు పురుగు అనీ... చందమామ పురుగు అనీ...లేడీ బర్డ్ అనీ... ఇంద్రగోప పురుగు అని కూడా అంటారు. ఇలా చాలా పేర్లు ఉన్న ఈ పురుగు చూడటానికి ఎర్రని మఖ్మల్ బట్టతో చేసిన బొమ్మలాంటి పురుగులా ఉంటుంది. ముట్టుకుంటేనే అత్తిపత్తి చెట్టు ఆకుల్లా ముడుచుకు పోయే స్వభావం ఉన్న ఈ పురుగులు నేలమీద కాసింత ఇసుక నేలల్లో , పచ్చగడ్డి కాసింత ఉన్న చోట్లలో విరివిగా కనిపిస్తాయి. ఈ అందమైన, మెత్తనైన పురుగులు వర్షాకాలం తొలకరి వర్షాలు కురవగానే, బిల బిల మంటూ కుప్పలు కుప్పలుగా కనిపించి కనువిందు చేస్తాయి...